www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 21 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక :25 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## సెబీ క్లీన్‌చిట్‌తో రూ. 69 వేల కోట్లు పెరిగిన అదానీ గ్రూప్ మార్కెట్ విలువ

అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని తాజాగా భారతీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో శుక్రవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 69,000 కోట్లకు పైగా పెరిగింది. అదానీ గ్రూప్‌పై ఆరోపణలను సెబీ క్లియర్ చేయడంతో ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ పుంజుకుంది. అత్యధికంగా లాభాలను చూసిన కంపెనీల్లో అదానీ పవర్ షేర్ 12.40 శాతం పెరగ్గా, అదానీ టోటల్ గ్యాస్ 7.35 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 5.33 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 5.04 శాతం రాణించాయి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 4.70 శాతం పెరిగాయి.



## అలాంటి ట్రాప్‌లో పడొద్దు

- ఇరాన్‌లో జాబ్ ఆఫర్లపై కేంద్రం వార్నింగ్
- భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.
- ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం
- పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి
- ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు.



## ఉగ్రవాద కుట్ర భగ్నం

- జమ్మూకశ్మీర్‌లో చైనా గ్రెనేడ్లు స్వాధీనం..
- పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం
- 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం
- సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం

# పూల పండుగ వచ్చింది తెలంగాణ మురిసింది

- బతుకమ్మ వేడుకలకు సర్వం సిద్ధం
- నేటి నుంచి బతుకమ్మ వేడుకలు ప్రారంభం
- పాటల్లో తెలంగాణ ప్రాంత తీయదనం
- స్త్రీల జీవితానికి అద్దం పట్టేలా పాటలు

హైదరాబాద్

సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాల్ని చాటి చెప్పేవి పండుగలు. వాటిలోనూ ఒక్కో పండుగది ఒక్కో విశిష్టత, ప్రత్యేకత. అందులో తెలంగాణాకే ప్రత్యేకమైన పండగ బతుకమ్మ. బతుకునే తల్లిగా భావించే సంస్కృతికి నిలువుటద్దంలా నిలుస్తుంది ఈ పండుగ. పూలను దేవతగా కొలిచే అపురూప వేడుక బతుకమ్మ. తీరొక్కపూలను బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒక్కచోట చేరి జీవితపాఠాలను పాటలుగా ఆలపిస్తారు. ఆశ్వీయుజ మాసం అమావాస్య రోజున బతుకమ్మ ప్రారంభమవుతుంది. ఆ రోజును పెత్తరామాస, పెద్దల అమావాస్య, మహాలయ అమావాస్య అని అంటారు. 9 రోజుల పాటు సాగే ఆ వేడుకలకు మరోసారి ముస్తాబయింది తెలంగాణ. పండుగల పరమార్థం మంచిని చాటి చెప్పడం ప్రజల మధ్య ప్రేమ, ఐకమత్యాలను పెంచడం. అలాంటి వాటిని బతుకమ్మ పండుగ రెట్టింపు - మిగతా3లో





# ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ

- దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక టెక్నాలజీ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం .....
- ఫ్యాక్టరీలో ట్రయల్ రన్ విజయవంతం ..... సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్‌తో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ.....
- ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుంది.........
- త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం..
- మంత్రి తుమ్మల .....

హైదరాబాద్

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ తో ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. శనివారం నాడు అధికారులతో కలసి సిద్దిపేట జిల్లా నర్మేట్ట లో ఆయిల్ ఫెడ్ 300 కోట్లతో నిర్మాణం చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా - మిగతా3లో

## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

- హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు
- 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది
- ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు
- మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి
- విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది
- కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని



# మహిళలకు వడ్డీ లేని రుణాలు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రణాళికతో ముందుకెళుతున్నాం
- సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటే అందరూ నవ్వారు
- మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం.
- హైదరాబాద్ లో 50,764





## రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా

- "విద్యా వ్యవస్థ పూర్తిగా దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లింది
- రేవంత్ రెడ్డికి ఢిల్లీకి వెళ్లడమే సరిపోతోంది
- శ్యామ్ పిట్రోడా ట్రైనింగ్ ఇవ్వడం వల్లే రాహుల్ గాంధీ అలా తయారయ్యారు



## మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

- ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా
- విజయ్ సంచలన వ్యాఖ్యలు
- ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు
- "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు
- వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే..
- తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు.
- "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం

# ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం

- ఆస్పత్రుల మాటొకటి... సర్కారీ మరొకటి
- ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.
- విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం

అందరికీ వైద్యం

హెల్త్ కేర్ ట్రస్ట్ రాజీవ్ ఆరోగ్యశ్రీ

హైదరాబాద్

తెలంగాణలో 1400 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించడంతోపాటు ఆసుపత్రిలో సేవల ధరలు 20శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు సేవలు నిలివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు రోగులను అయోమయంలో పడేస్తున్నాయి. ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం - మిగతా3లో

## అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

- వీసా ఫీజుపై అమితాబ్ కాంత్
- "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది.
- భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది
- అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది"



## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక



# ప్రజ్ఞాపూర్ ఊర చెరువు ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

గజ్వేల్ పట్టణ ప్రధాన రోడ్డు మరియు పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే..

కెసిఆర్ ని గజ్వేల్ ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే పదేన్లుగా సీఎం గా ఉన్న ఎటువంటి చర్యలు తీసుకోలేదు

వంటేరు ప్రతాప్ రెడ్డి వెంచర్ కోసం కాల్వలను పూడ్చటం వల్లనే ఈ దుస్థితి

తూముకుంట నర్సారెడ్డి కబ్జాల వల్లనే తూప్రాన్ రోడ్ ముంపుకు గురి కావడం

అక్రమ వెంచర్లు నిర్మించడం.వలనే రహదారులు కాలనీలు నీట మునిగాయి

బిజెపి నాయకులు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్..



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలో ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను మూసి వేయడం వలన పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు గురవడం జరుగుతుంది.. ఈ సమస్యకు సిద్దిపేట జిల్లా కలెక్టర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శ్రీ పార్దేశ్వర దేవాలయం కాలనీవాసులకు మద్దతుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మెయిన్ రోడ్డుపై బైఠాయించి నిరసన, ధర్నా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ లు మాట్లాడుతూ ఈ వరద సమస్యపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ కీ ప్రజావాణిలో వినతి సమర్పించిన వారం రోజులు గడుస్తున్న ఏలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రభుత్వాలు ఉన్నప్పుడు చేసిన నిర్లక్ష్యం వల్లనే ఈరోజు గజ్వేల్ పట్టణ ప్రధాన రోడ్డు మరియు పలు కాలనీలు, హాస్పిటల్స్ ముంపుకు గురికావడం జరుగుతుందన్నారు గతంలో ఇరిగేషన్ శాఖ తరపున కాలువలను మూసిన వారి పై చర్యలు తీసుకుంటామని చెప్పినా వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరగానే గత నీటి ప్రధాని శాఖ మంత్రి హరీష్ రావు ఆ విషయాన్ని గాలికి వదిలేశారని అన్నారు బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి వెంచర్ కోసం కాల్వలను పూడ్చటం వలనే ఈ యొక్క దుస్థితి వచ్చింది అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి కబ్జాల వల్లనే తూప్రాన్ రోడ్ ముంపుకు గురి కావడం జరిగిందన్నారు గజ్వేల్ సమస్యలపై పరిష్కారం చెపుతారని నమ్మకంతో కెసిఆర్ ని గజ్వేల్ ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే పదేన్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న ఎటువంటి చర్యలు తీసుకపోగా నేడు గజ్వేల్ వైపు కూడ చూడకపోవడం శోచనీయమన్నారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సమస్యల పరిష్కారానికి దారి చూపిస్తుంది అని అనుకుంటే కాంగ్రెస్ పార్టీ గ్రూపుల కుమ్ములాటలకు తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు ఇప్పటికైనా అధికారులు ఈ యొక్క సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని మున్సిపల్ అధికారులు కాలువల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా నాయకులు జిల్లా రమేష్, చేప్యాల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దురి నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, పట్టణ కార్యదర్శి చిక్కుడు ప్రసాద్, సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, ఐల మహేందర్, కొలుపుల నరేందర్, కాశమైన సందీప్, కోటే స్వామి, నిరంజన్ రెడ్డి, ఎల్ల మధు, గడియారం రాజేశ్వరి చారి, కాళ్ల సాయి, తిప్పతి నరేష్, చిక్కుడు సాయి, అభినాష్ చారి, పార్థేశ్వర కాలనీవాసులు, ఏ బి సి చిల్డ్రన్ మరియు యశస్వి ఆర్థోపెటిక్ హాస్పిటల్ యాజమాన్యం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు బాధిత గ్రామాల్లో పర్యటించిన అరకు ఇన్‌ఛార్జి దొన్ను దొర



**అల్లూరి జిల్లా సామాన్యుడు అస్త్రం :** మండలం భూర్జ పంచాయతీ మజ్జి వలసలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం ప్రభావిత గ్రామాల్లో అరకు టిడిపి ఇన్‌ఛార్జి, ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ దొన్ను దొర శనివారం పర్యటించారు. ముందుగా పోరాట కమిటీ సభ్యులతో సమావేశమై హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలని, 51 జీవో రద్దు చేయాలని డిమాండ్‌లతో కూడిన మెమోరాండం ఆయనకు సమర్పించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్టు వల్ల 7 పంచాయతీలు, 120 గ్రామాలు, 20 వేల మంది నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉందని, గిరిజనులు అడవులపై ఆధారపడి జీవిస్తున్నందున తమను గ్రామాలు వదిలి వెళ్ళమని చెప్పడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ తమకు తెలియకుండా డ్రోన్ సర్వేలు నిర్వహించడం, సర్వే రాళ్లు పాతడం 1/70 చట్టం, పీసా, అటవీ హక్కుల చట్టాలకు వ్యతిరేకమని ఆరోపించారు. నవయుగ, అదానీ సంస్థలకు అనుకూలంగా జరుగుతున్న ఈ చర్యలను తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తర్వాత జరిగిన సమావేశంలో దొన్ను దొర మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. 2023లో వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిందని వివరించారు. "నేను కూడా గిరిజన బిడ్డను, అడవిబిడ్డల శ్రేయస్సే నా ప్రాధాన్యం" అని ఆయన అన్నారు. గ్రామస్థుల సమక్షంలో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ఫోన్‌లో సంప్రదించి, మజ్జి వలస పరిసరాల్లో ఎటువంటి సర్వేలు నిర్వహించవద్దని కోరారు. దీనికి వెంటనే స్పందించిన కలెక్టర్ అన్ని సర్వేలు నిలిపివేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోరిబోరి లక్ష్మి, హుకుంపేట మండల అధ్యక్షులు శతక బొంజు బాబు, అరకు వ్యాలీ మాజీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, మాజీ సర్పంచ్ గొల్లోరి సుబ్బారావు, కూటమి నాయకులు, గ్రామ కమిటీలు మరియు భూర్జ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు

# పెద్ద గురువు పాఠశాల రికార్డులను తనిఖీ చేస్తున్న అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ



**సామాన్యుడు అస్త్రం పహుకుంపేట :** హుకుంపేట మండలం లోని పెదగరువు స్కూల్ కాంప్లెక్స్ ,స్కూల్ ను విజిట్ చేయడం జరిగింది గిరిజన సంక్షేమా ఆశ్రమ బాలికల పాఠశాలలు పెద్దగరువు,మత్స్య పురం, పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ముందుగా పాఠశాల సందర్శించి రికార్డులు కరెంటు గురించి ఆరా తీశారు పిల్లలు హాజరు శాతం ఎస్ఏ వన్ పరీక్ష గురించి అసెస్మెంట్ బుక్స్ గురించి పరిశీలించి విద్య భోజన వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ విద్య వ్యవస్థ పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి విద్య సతశాతం పెంచాలని ఆయన సూచించారు. విద్యార్థులకు విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రుచికరమైన భోజనాలతో పాటు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. అలాగే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం స్నాక్స్ సమయానికి అందించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న మెను భోజనం అందించాలని విద్య విషయాలు గాని ఏదైనా లోపల జరిగితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పరిసరాలను శుభ్రపరుస్తూ విద్యార్థులు అనారోగ్యం గురికాకుండా చూడాలన్నారు. ఉపాధ్యులందరూ విద్య బోధనపై దృష్టి పెట్టి. క్రీడరంగంలో గాని అన్నిరంగంలో విద్యార్థులకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదగరువు ప్రధానోపాధ్యాయురాలు పి.నిర్మల, మత్స్య పురం పాఠశాలలో మొస్య.సత్యారావు, ఈరోజు హుకుంపేట మండలం పెద్దగరు కాంప్లెక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తూప్రాన్ రోడ్లో గల సెంట్ పీటర్స్. టాలెంట్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ ఫిలిక్స్ రజిని కరస్పాండెంట్ సేవియర్ పాల్గొన్నారు తెలంగాణ అంటే బతుకమ్మ అంటే తెలంగాణ అని ఇంత మంచి సంస్కృతిని ప్రకృతి పండుగను మనమంతా పరిరక్షించుకుందాం అని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు బతుకమ్మలను అందంగా పేర్చి ఆటల పాటలతో జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలను పూజించే ప్రత్యేక పండుగ ఇది ప్రపంచంలోనే విశిష్టమైన పండుగని తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగినాయి

## జనగామలోని ఆదర్శ హైస్కూల్ లో బతుకమ్మ సంబరాలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామలోని ఆదర్శ హైస్కూల్ (ఇం/మీ) పాఠ శాల లో ఈ రోజు దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ ఉత్సవంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో, బతుకమ్మ ఆటలతో పాఠశాల పండుగ వాతావరణంత కళకళలాడింది ఈ కార్యక్రమాలను, ఆటపాటలను ప్రిన్సిపాల్ పిన్నింటి స్వాతి కరెస్పాండెంట్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు దసరా ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు

## అక్షర సేవా పురస్కార గ్రహీత డాక్టర్ వేముల సదానందంకు కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ ఇటీవల జనగామ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డును అక్షర సేవా పురస్కారాన్ని స్వీకరించిన ఉపాధ్యాయులు, కవి డాక్టర్ వేముల సదానందంను శనివారం జనగామ జ్యోతి నగర్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక ఘన సన్మానించింది. ఐక్యవేదిక బాధ్యులు పలువురు మాట్లాడుతూ కళా,సాహితి,విద్యారంగంలో విశేషమైన సేవలు అందిస్తూ ఉత్తమ సేవాసుగుణం కలిగిన సదానందం అభినందనీయులని అన్నారు. సదానందం సేవాతత్పరతను నెల్లుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లుట్ల రవీందర్ రావు గుర్తించి అక్షర సేవా పురస్కారంతో సత్కరించడం హర్షదాయకమన్నారు. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థ కార్యక్రమాల్లో చక్కని గాత్రంతో అర్థవంతమైన వ్యాఖ్యానం చేయడంలో సదానందం దిట్ట అని కొనియాడారు. ఇలాంటి పురస్కారాలు మరిన్ని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, గడ్డం మనోజ్ కుమార్, చిలుమోజు సాయికిరణ్, రంగరాజు ప్రసాద్, లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్ మీదనే ప్రాథమిక చికిత్స చేసిన ప్రముఖ ఆర్థోపెడిషన్ డాక్టర్ సి ఎస్ అభిలాష్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లాలో నెల్లుట్ల ఓవర్ బ్రిడ్జి మీద ఈరోజు సాయంత్రం అనుకోకుండా జరిగిన ప్రమాదం నందు గాయపడిన క్షతగాత్రులకి రోడ్డు మీదనే ప్రాథమిక చికిత్స చేసి కుట్లు వేసి తన యొక్క ఔదర్యాన్ని చూపిన డాక్టర్ అభిలాష్ సి ఎస్ నెల్లుట్ల బ్రిడ్జి మీద ప్రమాదం జరిగిన వెంటనే అటుగా వెళుతున్న ఆయుష్మాన్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ అభిలాష్ సి ఎస్ మరియు మాచర్ల బిక్షపతి ఆ ప్రమాదాన్ని గమనించి వెంటనే వారు కారు నుంచి దిగి వారికి ప్రాథమిక చికిత్స అందించి ఎక్కడైతే గాయం జరిగిందో అక్కడ రక్తస్రావం జరుగుతుంటే వెంటనే తన కారులో ఉన్న ప్రాథమిక కిట్ తీసుకొని కుట్లు వేసి ప్రాణాపాయం నుండి కాపాడిన సంఘటన ఈరోజు సాయంత్రం జనగామ నందు జరిగింది ఈ విధంగా చేసిన వెంటనే రోడ్డు మీద ఉన్న ప్రజలు అటుగా వెళుతున్న ప్రజలందరూ ఈ యొక్క సన్నివేశాన్ని చూసి ప్రతి ఒక్కరు డాక్టర్లన్నీ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ టూ వీలర్ త్రీ వీలర్ ఫోర్ వీలర్ ఎవరైనా సరే వారి యొక్క వాహనం నందు ప్రాథమిక కిట్టు కచ్చితంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలియజేయడం జరిగింది.

# సింగరేణి అధికారుల నిర్లక్ష్యమే ప్రజల ప్రాణాలకు ముప్పు

**దుమ్ము,ధూళి వల్ల ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు**
**రాజుపేట,విఠల్ రావు నగర్,కోటకట్ట గ్రామాలను నిర్వాసిత ప్రాంతాలుగా గుర్తించాలి**
**ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి**
**సురక్షిత ప్రాంతాలకు తక్షణమే తరలించాలి**
**మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు**
**సింగరేణి జీఎం, తహసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా**
**నిర్వాసిత ఉద్యమాన్ని సంపూర్ణ మద్దతు**
**సిపిఎం జిల్లా కార్యదర్శి : మచ్చా**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పుగా వాటిల్లిందని,దుమ్ము ధూళి వల్ల ప్రజలు ప్రాణాంతక వ్యాధులతో తల్లడిల్లుతున్నారని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రాజుపేట,విఠల్ రావు నగర్,కోటకట్ట గ్రామాల ప్రజలు మా గ్రామాలను నిర్వాసిత ప్రాంతాలుగా గుర్తించాలని,ఆర్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి మమ్మలను ఈ ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి జిఎం కార్యాలయాన్ని మరియు తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస చారికీ, తహసిల్దార్ అద్దంకి నరేష్ లకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు పాల్గొని మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట,విఠల్ రావు నగర్, కోటకట్ట గ్రామాల ప్రజలు మణుగూరు ఓపెన్ కాస్ట్ గని వలన దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మణుగూరులో పీకే వన్ గని 1974 సంవత్సరంలో ప్రారంభించారని ప్రారంభానికి ముందు నుండే రాజుపేట,విఠల్ రావు నగర్,కోటగట్ట ఈ 3 గ్రామాలలో సుమారు 1000 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారని అన్నారు.గత కొన్ని సంవత్సరాల నుండి మణుగూరు ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వలన ఈ గ్రామాల్లోని ఇండ్లు బీటలు బారుతూ కొన్ని ఇండ్లు శిథిలావస్థకు వచ్చినటువంటి పరిస్థితి ఉందన్నారు. అదే కాకుండా బొగ్గు లారీల రవాణా అతివేగంతో ప్రయాణించడం వల్ల దుమ్ము,దూళి ఇండ్లపై పడడంతో ఇళ్లల్లో ఉన్న పలు రకాల పండ్ల చెట్లు నాశనమౌతున్నాయని, దుమ్ము,ధూళి వలన ఇప్పటికే అనేక మంది ఊపిరితిత్తులు,గుండె,చర్మవ్యాధులు, భయంకరమైన ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల,గుండె జబ్బులతో ఇప్పటికే కొంత మంది మరణించిన దుస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రాణాంతక జబ్బులతో ప్రజలు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి వైద్యం చేయించుకుంటూ లక్షల రూపాయలు ఆర్థికంగా నష్టపోతున్న పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లారీల రవాణా సందర్భంగా అనేక మంది ప్రజలు మరియు మూగజీవాలు మరణించిన పరిస్థితి కూడ ఉందన్నారు. మణుగూరు ఓసి వల్ల వచ్చే దుమ్ము,ధూళి తో ప్రజల ప్రాణాలకే ముప్పుగా ఉందని వాపోయారు.ఇటీవల కాలంలో మళ్లీ రాజుపేట గ్రామానికి చుట్టూ ఉన్న భూములను సింగరేణి యాజమాన్యం భూ సేకరణ చేయడం జరుగుతుందని, దానితో మరింత ప్రమాదం వాట్టిల్లుతుందని పేర్కొన్నారు .ఈ 3 గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా తక్షణమే గుర్తించి,ఆయా గ్రామాల్లోని ప్రజలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి,సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్వాసిత ఉద్యమాన్ని ఉధృతం చేయండి సిపిఎం సంపూర్ణ మద్దతు... మచ్చా నిర్వాసిత ప్రాంతలా ప్రజలు నిర్వహించే పోరాట కార్యక్రమంలో పాల్గొని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజుపేట




గ్రామం మా సింగరేణి బూమేనంటూ అనడం సబబు కాదన్నారు.మణుగూరులో పీకే వన్ బొగ్గు గని ఏర్పాటుకు ముందు నుండే అక్కడ గ్రామం ఏర్పడి అనేక ఏళ్ళ నుండి ప్రజలు నివసిస్తుంటే, సింగరేణి అధికారులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. రాజుపేట గ్రామంలో విద్యుత్ శాఖ విద్యుత్ సౌకర్యాలు కల్పించిందని,మున్సిపాలిటీ అధికారులు ఇంటి పన్నులు వసూళ్లు చేస్తున్నారని,అప్పుడు లేని సింగరేణి భూమి ఇప్పుడు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నిర్వాసిత ప్రాంత ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి పోరాటాలు చేయలని పిలుపు నిచ్చారు.మీ న్యాయమైన సమస్య పరిష్కారం ఐయ్యేంత వరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య, సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, కోడిశాల రాములు,బొల్లం రాజు,నైనారపు నాగేశ్వరరావు,పరువు ప్రభాకర్, నరసింహరావు, అనిత, బావుసింగ్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు జీఓ ప్రతులు దగ్ధం

**పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా పిసా మండల పోరం తీర్మానం.**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** హుకుంపేట మండలం సెప్టెంబర్ 20 ఈ రోజు స్తానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పిసా మండల పోరం అధ్యక్ష కార్యదర్శులు పి శంకర్ ,జె వెంకటరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వం ఏకపక్షంగా విడుదల చేసిన 51 జీఓ రద్దు చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేసాంలో పాల్గొన్న హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణా వ్యతిరేక పోరాట కమిటీ కో-కన్వీనర్,ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల క్రిష్ణరావు మాట్లాడుతూ,,, ఆదివాసులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రత్యేక హక్కులు చట్టాలు ఉల్లంఘనలకు గురికాకుండా, వాటిని పటిష్టంగా అమలు చేసే బాధ్యత పిసా గ్రామసభలపై ఉందన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో పిసా గ్రామసభల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏకపక్షంగా చేపట్టే కార్యక్రమాలన్నీ గిరిజన హక్కులు ,చట్టాలు ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. వాటిపై పిసా కమిటీలు ప్రత్యేక ధ్రుష్టి సారించాలన్నారు. మండలంలోని బూర్జ పంచాయితీ మజ్జివలసలో ఆదివాసుల ప్రత్యేక హక్కులు చట్టాలను తుంగలో తొక్కి పిసా గ్రామసభలను ఏమాత్రం గౌరవించకుండా ఏక




పక్షంగా, ప్రభుత్వం 51జీఓ జారీచేసిందన్నారు. ఆదివాసుల భూములను అప్పనంగా నవయుగ కంపెనీకి కట్టబెట్టాలని చూస్తుందాన్నారు. వాటిని నిరసిస్తూ ప్రభావిత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు అందుకు హుకుంపేట పిసా మండల పోరం మద్దతు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం ఎంపిడివో కార్యాలయం ఆవరణలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం విడుదల చేసిన 51 జీఓ ప్రతులను దగ్గదం చేశారు.నవయుగ కంపెనీకి దోచిపెట్టే హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వీల్లేదని,అనుమతులు రద్దుచేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ కీర్తన,ఏం రామకృష్ణ, పి చిరంజీవి,. తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలి

**పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు ఎంపీ డీకే.అరుణకు ఆర్ఆర్ఆర్ బాధితులు వినతి పత్రం అందజేత**
**కొందుర్గు మండల తంగళ్లపల్లి, ఆగిరాల, చెరుకుపల్లి, గంగన్న గూడ, కేశంపేట్ మండలం తొమ్మిది రేకుల, లింగందన, నిర్దవెల్లి, ఫరూఖ్ నగర్ మండలంలోని చించోడ్, ఉప్పరిగడ్డ, బీమారం, చౌదరి గూడ మండలం తూంపల్లి, వనంపల్లి, తుమ్మలపల్లి రైతుల బాధలు వర్ణనాతీతం**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** తమ గ్రామంలోని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్ ను మార్చాలని కోరుతూ కోందుర్గు మండల పరిధిలోని తంగల్లపల్లి, అగిరాల, గంగన్నగూడ, చెరుకుపల్లి, కేశంపేట్ మండలంలోని తొమ్మిది రేకుల, లింగందన, నిర్దవెల్లి, ఫరూఖ్ నగర్ మండలంలోని చించొడ్, బీమారం, ఉప్పరిగడ్డ, చౌదరి గూడ మండలంలోని తూంపల్లి, వనంపల్లి, తుమ్మలపల్లి గ్రామస్తులు శుక్రవారం పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ, తమ గ్రామాల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు వేస్తామని ప్రకటించారని, వ్యవసాయ పొలాల మీదుగా రహదారి నిర్మాణం చేపట్టడానికి సర్వే నంబర్లను ఎంపిక చేయడం సరికాదన్నారు.ఈ గ్రామాలలో మొత్తం చిన్న సన్నకారు రైతులే ఉన్నారని, 600మంది రైతులు రోడ్డున పడే అవకాశం ఉంది కాబట్టి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని మొరపెట్టుకున్నారు. 500 ఎకరాల భూమి రీజినల్ రింగ్ రోడ్ ద్వారా రైతులు కోల్పోతున్నారని అలాంటప్పుడు తమ గ్రామల మీదుగా రహదారిని ఎలా వేస్తారని అయగ్రామాల రైతులుబాదలు ఎంపికు వివారించారు. ఎంపీ అరుణమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఉందికదా అని మంత్రుల, ఎమ్మెల్యేల, వందల ఎకరాల భూస్వాముల కోసం ఇష్టారీతిన రింగు రోడ్డు అలైన్మెంట్లను మార్చి రైతులను గందరగోళానికి గురి చేస్తుందని, చిన్న సన్న కారు రైతులను ఆదుకోవడానికి, భూ బాధితులకు సరైన న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని అరుణమ్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు పసుల నర్సింహా యాదవ్, ఇస్నాతి శ్రీనివాస్, బల్వంత్ రెడ్డి, చేగు సుధాకర్ అప్ప, నరేందర్ రెడ్డి,బోయ అశోక్,అనిల్ కుమార్ గౌడ్, యుగేందర్, తిరుపతి, తంగళ్ళ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బాలరాజు, మైపాల్ రెడ్డి, మల్లారెడ్డి, రవిందర్ రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, లక్ష్మయ్య, హన్మంతు, ఆంజనేయులు గౌడ్, రవిందర్ గౌడ్, రాజురెడ్డి, జంగయ్య, రాములు, రఘునాథ్ రెడ్డి, కె.రవికుమార్, శ్రీను, రామకృష్ణ, రమేష్, నందు, అశోక్, అంజయ్య, నవీన్, ఎర్ర రవి, సందీప్, కాజన్న, బుచ్చమయ్య, చంద్రయ్య, వెంకట్ రెడ్డి మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు బతుకమ్మ వేడుకలు..

**విద్యార్థులకు సాంప్రదా విశిష్ట పై అవగాహన కల్పించిన హెచ్ఎం అంజయ్య**



**సామాన్యుడి అస్త్రం వైరా :** జూలూరుపాడు మండలంలోని అనంతారం పాఠశాలలో హెచ్ఎం అంజయ్య ఆధ్వర్యంలో పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల పురోగతి, సమస్యలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చించారు. అనంతరం స్కూల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు , విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ పండుగ సంబరాన్ని జరుపుకుంటున్నారు. దసరా సెలవుల ముందు రోజున లేదా ముందస్తుగా పాఠశాల ఆవరణలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలను ఉపయోగించి బతుకమ్మను అలంకరించి, సాంస్కృతిక సంప్రదాయాలకు అనుగుణంగా ఈ వేడుకలను జరుపుకున్నారు. పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు హెచ్ఎం అంజయ్య వివరించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు వెంకట నరసమ్మ, నిర్మల, శంకర్, భవాని మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రగతి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మహిళలందరు భక్తితో జరుకునేదే బతుకమ్మ పండుగ**
**ప్రగతి స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ అంబాదాస్**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ప్రగతి స్కూల్ లో శనివారం నాడు బతుకమ్మ వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి. అట పాటలతో కన్నుల పండుగగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగతి స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ అంబాదాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో మహిళలు, చిన్నారులు అత్యంత భక్తితో అట పాటలతో పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బతుకమ్మ ఆటపాటలో ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వీతియ, తృతీయ అవార్డులు కూడా అందజేశారు. ఇందులో కోసమేరుపు రాజస్థాని మహిళలు కూడా పాల్గొని బతుమ్మ వేడుకలో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, నీలం రమేష్, ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ రహేమత్ సార్, నర్సింహులు సార్, లక్ష్మణ్ సార్, ఉపాధ్యాయుని, ఊధ్యాయులు పాల్గొన్నారు.

## జనగామలోని శ్లోక కిడ్జ్ ప్రీ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు స్కూల్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామలోని శ్లోక కిడ్జ్ స్కూల్ (ఇం/మీ) పాఠశాల లో ఈ రోజు దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ ఉత్సవంలో చిన్నారులు నవ దుర్గా మాత వేషధారణ రావణ దహనం సీత రామ వేషధారణ ల తో దుర్గా మాత వేషధారణతో అంగ రంగ వైభవం గా సాగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పోషకులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు బతుకమ్మ పాటలతో, బతుకమ్మ ఆటలతో పాఠశాల పండుగ వాతావరణంత కళకళలాడింది ఈ కార్యక్రమాలను, ఆటపాటలను డైరెక్టర్ బాల్దే గణేష్ కరెస్పాండెంట్ కర్రె సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు దసరా ఉత్సవాల సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**సామాన్యుడు అస్త్రం రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణంలోని నారాయణ స్కూల్లో బతుకమ్మ సంబరాలు, ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శాంతికిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ పండగ అంటేనే తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు అద్దం పడుతుందని ఇలాంటి సాంస్కృతి, సంప్రదాయాలను మనం కాపాడుకోవాలని అని, రాష్ట్రంలోని మహిళలు చిన్నారులు అత్యంత భక్తి శ్రద్ధలతో పండుగను నిర్వహించుకుంటారని అలాగే మనం కూడా సంప్రదాయాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , ఉపాధ్యాయురాలు పాల్గొని పిల్లల ఆట,పాటలతో పాటు ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగిందనీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాంతి కిరణ్ మరియు ఉపాధ్యాయులు ముత్తయ్య, రాజేశం నవీన్, తిరుపతి రెడ్డి, రంజిత్ కుమార్, ఉపాధ్యాయురాలు భాగ్య, రోజా రాణి, చైతన్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనగామ జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామంలోని ఎంపిపిఎస్ బొమ్మకూరు పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు





**సామాన్యుడి అస్త్రం జనగామ:** జనగామ జిల్లా నర్మెట్ట మండలం బొమ్మకూరు గ్రామంలోని ఎంపిపిఎస్ బొమ్మకూరు పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలో హాజరైన విద్యార్థుల తల్లులు తమతమ బతుకమ్మలతో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎమ్. రామరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన సంస్కృతిని, ఆడపిల్లల గౌరవాన్ని ప్రతిబింబించే సాంప్రదాయం. విద్యార్థులు ఈ వేడుకల ద్వారా ఆనందం పొందడంతో పాటు సమాజంలో ఉన్న విలువలను కూడా అలవరచుకోవాలి" అని అన్నారు. రాబోయే సదరు బతుకమ్మ వేడుకల్లో ప్రతిరోజూ బతుకమ్మ యొక్క విశేషతను విద్యార్థులకు వివరించి వారిలో సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలి పాఠశాల తరఫున బతుకమ్మలతో వచ్చిన విద్యార్థుల తల్లులకు ప్రత్యేక బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ కార్యదర్శి సుజాత, గ్రామ పెద్దలు తిరుపతయ్య, కుమార్, అంగన్వాడి ఉపాధ్యాయులు నాగమణి, ఉమా, హిమబిందు, కృష్ణవేణి, ఆరోగ్య మేరీ హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు రాజ కిరణ్ సమన్వయం చేశారు

# ఎంపీఓ శ్రీనివాస్ అకాల మరణం బాధాకరం

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

మొగిలిగిద్ద మాజీ ఉప సర్పంచ్ తల్లిగారు అకాల మరణం

నివాళులర్పించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

మాజీ మన్సిపల్ చైర్మన్ నరేందర్ పలువురు నేతలు



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** ఎంపీఓ దీపాల శ్రీనివాస్ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి షాద్ నగర్ లో గాంధీనగర్ కాలనీలో వారి నివాసంలో ఎంపిఓ శ్రీనివాస్ పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు,అదేవిదంగా మొగిలిగిద్ద మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ తల్లి గారు లక్ష్మమ్మ అనారోగ్యంతో రాత్రి మృతి చెందిన విషయాని తీసుకున్న ఎమ్మెల్సి నవీన్ వారి భౌతిక కాయానికి పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తో పాటు మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్,మాజీ కౌన్సిలర్ యుగేందర్,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్,మరియు మొగిలిగిద్ద యువనాయకులు అన్వారీ రాజు, గుట్ట రాజు తదితరులు.

# పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

ఫరూఖ్ నగర్ మండలం లోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి, పెన్షన్ పెంచాలని పెన్షన్ దారుల మహాధర్నా

గ్రామ సెక్రెటరీ లకు వినతి పత్రం అందజేసిన ..

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ.

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని పెన్షన్ పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేసేంత వరకు రేవంత్ రెడ్డి సర్కార్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అన్నారు. ఈరోజు ఫరూఖ్ నగర్ కేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెన్షన్లు పెంచాలి అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ పలు గ్రామ పంచాయతీ సెక్రెటరీ కార్యాలయాన్ని పెన్షన్ దారులతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది జరిగింది. ఈ ముట్టడి ఆందోళన మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ అధ్యక్షులు నాగభూషణం మాదిగ అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ 6000/- వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి, నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత దారుణంగా మోసం చేశారని అన్నారు.ఏడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాక, పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే నిస్సహాయులైన పేదవర్గాల గోస నీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. భూస్వాములకు రైతు బంధు, రైతు రుణ మాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పేదలు ఏ ఆధారం లేని వారైనా వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని మండిపడ్డారు. 22 నెలల నుంచి పెన్షన్ దారులను దగా చేస్తున్న ఒక్క మాట కూడా మాట్లాడని ప్రతిపక్షాలు, పార్టీలు ఈ రాష్ట్రంలో ఉన్నాయని వీరికి వాళ్ళ వర్గ ప్రయోజనాలు తప్ప పేదల బాధలు పట్టవని విమర్శించారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని అసమర్థ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మిగిలిపోతున్నాడని అన్నారు. పెన్షన్ పెంచేంతవరకు పోరాటం ఆగదని ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధమే కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. అందులో భాగంగా 15 నా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కార్యాలయాల ముట్టడి చేశామని అలాగే ఈ రోజు 20 న అన్ని గ్రామ పంచాయితీల వద్ద వందలాది మందితో మహాధర్నాలు



ఉంచడం జరిగింది, తరువాత గ్రామ సెక్రటరీలకు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో అక్టోబర్ రెండో వారంలో లక్షల మందితో చలో హైదరాబాద్ పెన్షన్ దారుల మహాగర్జన సభ నిర్వహించి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని పోరాటాల ద్వారానే ప్రభుత్వ మెడలు వంచి పెన్షన్లు సాధించు కుంటామని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి. అలాగే నూతన పెన్షన్ మంజూరు చేయాలి లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ధర్నా అనంతరం పెన్షన్లకు సంబంధించి పను డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ నరేష్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నాగభూషణం మాదిగా, పిహెచ్పిఎస్ ఫరూక్ నగర్ నగర్ మండలం నాయకులు శివ రజక, ఇట్యాల యాదగిరి మాదిగ బూర్గుల సాయిలు మాదిగ విహెచ్పిఎస్ అంజి, సి హెచ్ పి ఎస్ సువర్ణ, దూసకంటి రామచంద్రయ్య, మంగలి జంగయ్య, బొంబాయి మల్లయ్య, దయ్యాల పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు

## రిపోర్టర్ మల్లికార్జున్ కు పరమార్శ

పరమార్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లికార్జున్ కు పరమార్శ



**సామాన్యుడి అస్త్రం - షాద్ నగర్ :** షాద్ నగర్ రిపోర్టర్ మల్లికార్జున్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి రిపోర్టర్ మల్లికార్జున్ ను పట్టణ స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రిలో పరమార్శించారు.ఈ సందర్భంగా ప్రయాణ సమయల్లో జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను గమనిస్తూ ప్రయాణం చేయాలని మనోధైర్యం కల్పించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఎమ్మెల్సి నవీన్ రెడ్డితో పాటు మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్,ఈశ్వర్ రాజు,జూపల్లి కౌశల్య శంకర్,పిల్లి శారద శేఖర్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, బిక్షపతి,పల్లె రఘునాథ్ రెడ్డి,భూపాల్ రెడ్డి,శేరి శ్రీనివాస్ రెడ్డి,జయంత్ రెడ్డి తదితరులు ప్రమార్శించారు..

## స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ సంబురాలు



**సామాన్యుడి అస్త్రం జనగామ:** బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించిన స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్ బాలాజీనగర్‌లోని స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్ లో ఈరోజు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు బాలాజీనగర్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రిన్సిపల్ డైరెక్టర్ రావుల ఉపేందర్ బాబు మరియు నలసాని తిరుపతి రెడ్డి బతుకమ్మలను ఒక అద్భుతమైన ఊరేగింపుగా పాఠశాల మైదానానికి తీసుకువచ్చారు. ఈ ఊరేగింపులో విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మైదానంలో, మహిళలు బతుకమ్మల చుట్టూ గొప్ప ఉత్సాహంతో, ఆనందంగా నృత్యం చేశారు. ఈ వేడుకలు పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నింపాయి

## సెయింట్ మేరీస్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు




**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్ నందు గల సెయింట్ మేరీస్ పాఠశాలలో.డైరెక్టర్స్ తుమ్మ శ్రీలతారెడ్డి మరియు ఉదయ్ భాస్కర్ రెడ్డి ప్రిన్సిపల్ జైమోన్ థామస్ మహిళా ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో.బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ శ్రీలత రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే అతి ముఖ్యమైన పండగ బతుకమ్మని మన సంస్కృతి సాంప్రదాయాలకు తెలంగాణ చరిత్రకు బతుకమ్మ పండగ ఆనవాలని పండుగలు మనం ఒంటరివారం కామని ఒక సందేశాన్ని అందిస్తుందని పండుగలను కలసి కట్టుగా జరుపుకోవడం వలన మానవులలో సమైక్యత భావం ఏర్పడుతుందని పాఠశాలలో అన్ని సందర్భాలకు సంబంధించి వేడుకలు నిర్వహిస్తామని ఇలా నిర్వహించడం వలన చిన్నారులు పండగ నేపథ్యాలను చరిత్రను తెలుసుకోవడం కొరకు ఈ వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్, ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలను జయప్రదం చేయడంలో సదా సహకరించే పేరెంట్స్ కు డైరెక్టర్ తుమ్మ శ్రీలత రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## రిపోర్టర్ మల్లికార్జున్ ను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు..

షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లికార్జున్ ను పరామర్శ



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** షాద్ నగర్ లో ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసుపత్రి పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడి షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ మల్లికార్జున్ జర్నలిస్టులు ఎండి ఖాజా పాషా (కేపీ), టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు రాఘవేందర్, కస్తూరి రంగనాథ్, నరసింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కేపీ ప్రస్తుత పరిస్థితిని ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యులు ఆనంద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని మల్లికార్జున్ కు సూచించారు. జర్నలిస్టులు వరుసగా గాయాల పాలు అవుతుండడం బాధాకరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. మల్లికార్జున్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. వృత్తిరీత్యా అనేక సందర్భాల్లో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా తగిన సహకారం అందించాల్సిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు.

## న్యూ మిలీనియం స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలియన్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగింది బతుకమ్మ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు జరుపుకునే ఒక ముఖ్యమైన పూల పండుగ. గౌరీ దేవి ఆరాధనతో పాటు, ప్రకృతికి, స్త్రీత్వానికి ప్రతీకగా ఉండే ఈ పండుగలో తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ, ఆటలాడుతూ చివరి రోజున నిమజ్జనం చేస్తారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇది ప్రకృతిని, ముఖ్యంగా పూలను ఆరాధించే ఒక పండుగ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూ మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ ముసి పట్ల తిరుపతి రెడ్డి. ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పిల్లలు కలిసి నిర్వహించడం జరిగింది.

# షాదన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఘనంగా ముగిసిన (ఏఐసిటీఈ వాణి) ఎఫ్డిపి ప్రోగ్రాం

**సామాన్యుడి అస్త్రం సిద్దిపేట్:** హైదరాబాద్ పట్టణ కేంద్రంలో షాదన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలోసప్టెంబర్ 18 నుండి 20 వరకు మూడు రోజుల(ఏఐసిటీఈ వాణి) ఎఫ్డిపి ప్రోగ్రాం ఈసిఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ది రోల్ అఫ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఇన్ స్పేస్ ఎక్సప్లోరేషన్ విషన్ అపోర్చునిటీస్ ఫర్ ది డిఫెనన్స్ సెక్టార్ అనే అంశం పై వివిధ కాలేజ్ మరియు కంపెనీల నుండి వక్తలు ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ పై సెమినార్స్ ఇచ్చారు. ప్రోగ్రాం ముగిసిన అనంతరం షాదన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ ఉర్ రెహమాన్ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐసిటీఈ వాణి వారికి కృత్తతలు తెలిపారు. వివిధ కళాశాలల నుండి 75 మంది అధ్యాపకులు ఈ ప్రోగ్రాంలో పాల్గొన్నారని ఈ సందర్భంగా ప్రోగ్రాంలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ ఉర్ రెహమాన్, డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఏ మునీమ్,డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ ఇలియాస్, కో కో ఆర్డినేటర్ డాక్టర్ అమీర్ ఉల్లా ఖాన్ లోదీ, డాక్టర్ జీ



రవికుమార్, డాక్టర్ రవీందర్ కోరాని, డాక్టర్ సైదులు, ప్రొఫెసర్ సంపత్ కుమార్, వి వెంకటరశ్వర్లు, కే రాధిక, ఖాజా ఫసీయుద్దీన్,ఐ శ్రీనివాస్ రెడ్డి వివిధ విభాగాల ఆధిపతులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ సిబ్బందికి రూ.40 లక్షల ప్రమాద భీమా వర్తింపు పై కాంట్రాక్టర్లకు అవగాహన కార్యక్రమము





**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** తేదీ: 20.09.2025 నాడు, మణుగూరు ఏరియా జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం రోజున ఏరియాలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు 40 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తించడం కోసం కాంట్రాక్టర్లతో మరియు మణుగూరు ఏరియా సింగరేణి ప్రిన్సిపల్ ఎంప్లాయర్స్ తో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో సమావేశమును నిర్వహించి అవగాహన కల్పించారు. సింగరేణి కంపెనీ మరియు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకులతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఉచిత ప్రమాద బీమా సదుపాయం కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ నెల నుండి తప్పనిసరిగా సంబంధిత బ్యాంకులలో తమ యొక్క జీతం యొక్క ఖాతాలను మార్చుకోవలసినదిగా ఆదేశించడమైనది . కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించేందుకు, వారి సంక్షేమం కోసం 40 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా సదుపాయాన్ని వర్తించడం కోసం సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.బలరామ్ మరియు డైరెక్టర్(పా) గౌతమ్ పోత్రు కృషితో హెచ్ డి ఎఫ్ సీ బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగికి ఇది అమలు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబ సభ్యుల సామాజిక, ఆర్థిక భద్రత చర్యల్లో భాగంగా వీటిని చేపడుతున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలియజేశారు. ప్రమాద బీమా సదుపాయం వర్తించడానికి ప్రతీ కాంట్రాక్ట్ ఉద్యోగి హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లలో శాలరీ అకౌంట్ కలిగి ఉండాలని.. ఈ విషయంలో ఏరియా ప్రిన్సిపల్ ఎంప్లాయర్స్ సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా వారికి అవగాహన కలిగించాలని, ఈ నెల 25 తేదీ లోగా తప్పనిసరిగా అమలు చేయాలని జిఎం దుర్గం రామచందర్ ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్ రమేశ్, డివై, సిఎంఓ జ్యోతిర్మై, మేనేజర్ కేపియూజి టైరెడ్డి వెంకటేశ్వర్లు, మేనేజర్ కొండాపురం గని నరసింహ రావు, హెచ్ది (ఎస్ఎంఎస్ ప్లాంట్) సతీశ్, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియా సెక్యూరిటీ అధికారి కె. శ్రీనివాస్, డివై. ఎస్ఈ ( సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్, అన్ని గనుల సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో ఇల్లందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో

### మాజీ డైరెక్టర్(ఈ సతీమణి హరిణి సత్యనారాయణ కి వీడ్కోలు సన్మానం

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ఏరియాలో ఇల్లందు లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ డైరెక్టర్(ఈఎం) సతీమణి హరిణి సత్యనారాయణ కి వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిఎం మణుగూరు సతీమణి దుర్గం సుమతి రామచందర్, డైరెక్టర్ ( ఆపరేషన్స్) సతీమణి మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్(పిపి) సతీమణి విజయ వెంకటేశ్వర్లు, డైరెక్టర్( ఈఎం) సతీమణి పద్మజ తిరుమల రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ డైరెక్టర్(ఈఎం) సతీమణి హరిణి సత్యనారాయణ మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ ఆధ్వర్యంలోను మీ సామాజిక సేవలు నిరంతరం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ తనకు జరిగిన ఆత్మీయ వీడ్కోలు సత్కారం పట్ల ధన్యవాదలు తెలియజేశారు. అనతరం విశిష్ట అతిథిగా పాల్గొన్న మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ మనం ఏ ప్రాంతంలో






వున్నా, మన జీవితాలు ఎంత బిజీగా గడుపుతున్నా, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం మన అందరి నైతిక భాధ్యత. ఈ భాధ్యత నిర్వాహణలో మహిళలు ఎల్లప్పుడు ముందుంటారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇదే స్ఫూర్తితో మునుముందు కూడా చురుగ్గా పాల్గొంటూ మన సాంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాలకు అందించాలన్నారు. అలాగే నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఇతర డైరెక్టర్ల సతిమణులను కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా లేడీస్ క్లబ్ సభ్యులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమలో ఇల్లందు లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు కవిత వీరభద్ర రావు, కరుణశ్రీ లక్ష్మీపతి గౌడ్, వి.హారతి, శ్రీదేవి, స్వాతి, సరిత, లక్ష్మి, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీ ఫేస్-3 వాసుల వినతిపత్రం అభివృద్ధి పనులపై హామీ ఇచ్చిన పిఏసి గాంధీ

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ ఫేస్-3 వాసులు పలు సమస్యలు, అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యుజిడి పనులు, తాగునీటి వసతి, రోడ్ల పూర్తి, స్ట్రీట్ లైట్లు, ఐరన్ పోల్స్ స్థానంలో సిమెంట్ పోల్స్, పార్కుల అభివృద్ధి, చెత్త తొలగింపు వంటి అంశాలను నివాసులు కోరారు. దీనిపై స్పందించిన గాంధీ కాలనీలో త్వరలోనే పర్యటించి, యుజిడి, రోడ్డు పనులను తక్షణమే ప్రారంభిస్తామని, డ్రైనేజీ తాగునీటి వ్యవస్థలను మెరుగుపరుస్తామని, దశలవారీగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. "ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే



పరిష్కరిస్తాను. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను" అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ ఫేస్-3 మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు గోపరాజు, కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొత్తగా వీధి వ్యాపారులను గుర్తింపు..

### ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశం.

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని మెప్మా యం డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని వార్డులలో ఉన్న వీధి వ్యాపారులుగా ఉన్న వారిని గుర్తించి, వారికి లోన్ అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మెప్మా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగడానికి లోన్ తీసుకుని చెల్లిస్తు, వారు చిన్న షాప్ ల నుండి పెద్ద షాప్ ల వరకు ఎదగాలని ఆయన అన్నారు. మెప్మా సిబ్బంది లోన్ అందించే అవకాశం ఉన్నందున వీధి వ్యాపారులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది జ్యోతి, మంజుల, దేవేంద్ర, విజయ, సరళ, మాలతి, అభేద భాను, రజితలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## గూడ్స్ షెడ్ రోడ్డుపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి జనసేన వినతిపత్రం



**సామాన్యుడి అస్త్రం, కూకట్ పల్లి :** కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్‌లోని గూడ్స్ షెడ్ రోడ్డుపై సరైన డివైడర్ లేకపోవడం వల్ల ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై జనసేన పార్టీ నాయకులు కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. జనసేన నాయకులు మాట్లాడుతూ "పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించేంతవరకు ఎదురుచూడకుండా, వెంటనే డివైడర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి" అని డిమాండ్ చేశారు. దీనిపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించి, ఆ ప్రాంతంలో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగేంద్ర, వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్, వేముల మహేష్, పండుగ సూర్య, రామకృష్ణ, శ్రీనివాస్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు




**సామాన్యుడి అస్త్రం, మియాపూర్:** మియాపూర్‌లో ట్రాఫిక్ రద్దీ సమస్యను తగ్గించి పాదచారులకు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ పోలీసులు శనివారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. సినీటౌన్ రోడ్ నుండి జేపీ నగర్ రోడ్ వరకు విస్తృతంగా ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను తొలగించారు. వ్యాపారులు, దుకాణాదారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల వాహనాల రాకపోకలు ఇరుకుగా మారడంతో పాటు పాదచారులు రోడ్డు మీదకు దిగిపోవాల్సి వస్తున్న పరిస్థితిని పోలీసులు సీరియస్‌గా పరిగణించారు. ఈ సందర్భంగా మియాపూర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండేలా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌లు పాదచారులకోసమేనని, వాటిపై మళ్లీ ఆక్రమణలు జరిగితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని, పౌరులు తప్పనిసరిగా సహకరించాలంటూ విజ్ఞప్తి చేశారు. పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ ఆక్రమణలను తొలగించడంపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఫుట్‌పాత్‌లపై నడవలేక రోడ్డుపైకి దిగాల్సి వచ్చేదని, దీంతో ప్రమాదాల పరిస్థితి ఏర్పడేదని, ఇప్పుడు సమస్య కొంతవరకు తగ్గిందని వారు అభిప్రాయపడ్డారు.

## జగన్ చుట్టూ చక్రబంధం

**విజయవాడ**

వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు. తన పార్టీ నేతలు, కార్యకర్తలు ఈవిషయంలో అసంతృప్తిగా ఉన్నప్పటికీ చంద్రబాబు దూరాలోచనతో దానిని పట్టించుకోనట్లు వదిలేస్తున్నారు. ఇక తాజాగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తిరిగి దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమని సీబీఐ సుప్రీంకోర్టుకు చెప్పడాన్ని కూడా కొందరు ఉదహరిస్తున్నారు.

# వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థుల ప్రతిభకు గౌరవం

**సామాన్యుడి అస్త్రం, గచ్చిబౌలి :** ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గౌలిదోడి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లలో ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్, ఆపరేషన్ సింధూర వంటి జాతీయ అంశాలపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయడంతో పాటు వారి శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం క్రికెట్ బ్యాట్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, యోగా మ్యాట్స్, చెస్ బోర్డులు వంటి క్రీడా సామగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని, క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అలాగే భారత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ప్రధాని నరేంద్ర మోదీ కలలు కంటున్న వికసిత్ భారత్ 2047 సాధనలో ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళా మోర్చా, యువమోర్చా, ఎస్టీ మోర్చా నాయకులు మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానిలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో భారాస విజయం ఖాయం

బంపర్ మెజార్టీతో గెలవబోతుంది
- కాంగ్రెస్ పార్టీకి ఘోర ఓటమి తప్పదు
- ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారు
- కేసీఆర్ చేసిన మంచిని ప్రజలు మరోసారి కోరుకుంటున్నారు
- కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు
- శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక తథ్యం
- జూబ్లీహిల్స్ గెలుపుతో శేరిలింగంపల్లిలోనూ గెలుస్తాం
- భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి

**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతున్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు బిఆర్ యస్ పై మంచి స్పందన ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస



నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ నుంచి ప్రజలు ఓటమి రుచి చూపిస్తారని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. సామాన్యులు కాంగ్రెస్ సర్కార్ లో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఆ ప్రభావం ఈ ఉప ఎన్నికల్లో కనిపించబోతుందన్నారు. అంతే కాదు కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ చేసిన మార్పు మాయ నుంచి ప్రజలు బయటపడ్డారని స్పష్టం చేశారు. వాస్తవాలను ప్రజలు గమనించారని, మోసాలతో ప్రజలను మభ్యపెట్టలేరని రవీందర్ యాదవ్ తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధే మా పార్టీని గెలిపిస్తుంది జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనంతరం శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక రానున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ విజయంతో భారాస శేరిలింగం పల్లి లోనూ అదే ఊపును కొనసాగిస్తుందన్నారు. పార్టీ



మారిన ఎమ్మెల్యేలను ప్రజలు తిరస్కరిస్తున్నారని, వారిని చిత్తు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం ఉన్నారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస చాలా బలంగా ఉందన్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదన్నారు. శేరిలింగంపల్లిలో అభివృద్ధికి నాటి భారాస సర్కార్, అప్పటి సీఎం కేసీఆర్ అత్యధిక నిధులను కేటాయించారని గుర్తు చేశారు. కేటీఆర్ అహర్నిషలు కష్టపడి నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న శేరిలింగం పల్లిలోనూ కేటీఆర్ ఆధ్వర్యంలో గెలవబోతున్నట్లుగా భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

కోలీవుడ్ అగ్ర నటుడు, తమిళగ వెట్రి కగళం అధినేత విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు గుప్పించారాయన. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యలో ప్రభాకరన్ మాస్టర్ మైండ్ అన్న విషయం తెలిసిందే.

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా విజయ్ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార యాత్రలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో శనివారం నాగపట్టణంలో జరిగిన టీవీకే ప్రచార సభలో విజయ్ భావోద్వేగంగా ప్రసంగించారు. “ఈళం తమిళులు మన సంతతి వాళ్లు. వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే.. తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు. ఆయన(ప్రభాకరన్‌ను ఉద్దేశించి..) వాళ్లకు తల్లి లాంటి ప్రేమను పంచారు. శ్రీలంక తమిళుల కోసం మనం గొంతెత్తడం మన బాధ్యత” అని ప్రసంగించారు.

నాగపట్టణం శ్రీలంక సమీపంలో ఉండడం.. ఈళం తమిళుల సమస్య కారణంగా మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా ప్రభావితం కావడం వల్ల విజయ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో మత్స్యకారుల సమస్యలపైనా ఆయన మాట్లాడారు. “మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం. ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా అని అన్నారు. మత్స్యకారుల జీవితాలు ఎంత ముఖ్యమో.. ఈలమ్ తమిళుల జీవితాలు కూడా మాకు అంతే ముఖ్యం అని అన్నారాయన.

అయితే శ్రీలంక తమిళులకు విజయ్ మద్దతు ప్రకటించడం ఇదేం తొలిసారి కాదు. శ్రీలంక అంతర్యుద్ధ (2008 చివరి నుంచి 2009 మే వరకు) సమయంలో ఉత్తర శ్రీలంకలోని ముల్లివాయ్క్కాల్ ప్రాంతంలో సైన్యం చేతిలో తమిళులు ఊచకోతకు గురికావడం తీవ్ర దుమారం రేపింది. దీనికి



నిరసగా చెన్నైలో జరిగిన నిరాహార దీక్ష కార్యక్రమంలో విజయ్ పాల్గొని శ్రీలంక తమిళులకు సంఘీభావం ప్రకటించారు. అయితే ఆ సమయంలో శ్రీలంక తమిళులకు మద్దతు ఇవ్వడం అంటే ఎల్‌టీటీఈకి మద్దతు ఇచ్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కానీ.. గతంలో కరుణానిధి సహా తమిళనాడుకు చెందిన ఏ రాజకీయ నేత కూడా నేరుగా ప్రభాకరన్‌పై ఈ స్థాయిలో ప్రశంసలు గుప్పించిన దాఖలాలు లేవు. ప్రభాకరన్‌ను తాను ఉగ్రవాదిగా చూడడని.. అయితే ఈళం తమిళుల కోసం ఎల్‌టీటీఈ లక్ష్యాలు గొప్పవే అయినా.. ఆచరించే పద్ధతులు సరికావంటూ కరుణానిధి బహిరంగంగానే చెబుతుండేవారు. అలాంటి విజయ్ ఇప్పుడు బహిరంగంగా ప్రభాకరన్‌పై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.

### విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రియాక్షన్

విజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పందిస్తూ.. ప్రభాకరన్ %ాుజు% అధినేతగా, భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నిన వ్యక్తి అనే విషయం గుర్తుంచుకోవాలి. అలాంటి వ్యక్తిని పొగడటం భారత ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయడమే. పైగా ఎల్టీటీఈపై భారత ప్రభుత్వ నిషేధం ఉంది. అలాంటప్పుడు ఆ గ్రూప్ అధినేతను పొగడడం చట్టపరంగా, నైతికంగా అనుచితం అని మాణికం ఠాగూర్ అన్నారు.

### ఎల్‌టీటీఈ ప్రస్థానం

(లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈళం) అనేది 1976లో స్థాపితమైన ఒక సాయుధ సంస్థ. శ్రీలంకలో స్వతంత్ర తమిళ ఈళం ప్రాంతం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసింది. ఫలితంగా ఆ సంస్థకు, సైన్యానికి మధ్య జరిగిన అంతర్యుద్ధంలో వేలాది శరణార్థులుగా భారత్‌కు వచ్చారు. అయితే.. ఆ సమయంలో భారత ప్రధానిగా ఉన్న రాజీవ్ గాంధీ ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ (%ఖ్రాఖఫీ%) పేరిట సైన్యాన్ని శ్రీలంకకు పంపించారు. మూడేళ్లపాటు అది ఆ సాయుధ సంస్థతో యుద్ధం చేసి 1990లో భారత్‌కు తిరిగి వచ్చేసింది. అయితే.. ఈ చర్యను ద్రోహంగా భావించిన ఎల్‌టీటీఐ ప్రతీకారం కోసం ఎదురు చూసింది.

1991లో శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన రాజీవ్ గాంధీ.. మానవ బాంబు జరిపిన ఆత్మాహుతి దాడిలో మరణించారు. ఈ ఘటన తర్వాత అప్పటి భారత ప్రభుత్వం ఎల్‌టీటీఈని నిషేధించింది. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు %ాుజు% అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ మరియు ఆయన ఇంటెలిజెన్స్ చీఫ్ పొట్టు అమ్మన్ కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే.. రాజీవ్ గాంధీని తామే హతమార్చినట్లు ఎల్‌టీటీఈ ఏనాడూ అధికారికంగా ఒప్పుకోలేదు. అలాగని ఖండించనూ లేదు. చివరకు 2009లో శ్రీలంక సైన్యం చేతిలో ఎల్‌టీటీఈ ఓడిపోవడమే కాకుండా.. ఆ గ్రూప్ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ హతమయ్యారు. అప్పటితో %ాుజు% అంతరించిపోయింది.

## మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో దారుణం

**ఇంపాల్ :** మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో దారుణం ఘటన వెలుగు చూసింది. అస్సాం రైఫిల్స్‌కు చెందిన వాహనంపై కొందరు గుర్తుతెలియన వ్యక్తులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్‌కు శుక్రవారం సాయంత్రం పారామిలిటరీ దళాల 407 టాటా వాహనం బయల్దేరాయి. వారు ప్రయాణిస్తున్న వాహనం నంబోల్ సబెల్ లీకాయ్ ప్రాంతంలోకి రాగానే కొందరు గుర్తు తెలియని ముష్కరులు సైనికుల వాహనంపై కాల్పులు జరపడం స్టార్ట్ చేశారు. తమ దగ్గర ఉన్న తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ముష్కరుల దాడిలో సుమారు అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది అమరులయ్యారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఇంఫాల్‌లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖీఎటూ)కి తరలించారు. ప్రస్తుతం వారకి అక్కడ చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని భారత సైన్యం ఒక అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించింది.అయితే ప్రస్తుతానికి, ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు. సైనికులపై ఈ దాడికి పాల్పడిన సాయుధ వ్యక్తులను పట్టుకోవడానికి ఆర్మీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా స్పందించారు. ఆయన ఈ దాడిని ఖండిస్తూ, విధి నిర్వహణలో మరణించిన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అలాంటి ట్రాప్‌లో పడొద్దు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. ‘భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం’ అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు.

**ఐరాసలో పాక్ సింధు జలాల ప్రస్థావన.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్**

ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా ఆస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

## ఉగ్రవాద కుట్ర భగ్నం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. చైనా గ్రెనేడ్లతోపాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం తరలించేందుకు వాటిని అక్కడ దాచినట్లు భద్రతా సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, కశ్మీర్‌లోని ఏడు జిల్లాలైన శ్రీనగర్, బారాముల్లా, అనంత్‌నాగ్, కుప్వారా, హంద్వారా, పుల్వామా, షోపియన్‌లో జమ్ముకశ్మీర్ పోలీసులు, కౌంటర్ ఇంటెలిజెన్స్ సిబ్బంది కలిసి సోదాలు నిర్వహించారు. ఉగ్రవాద నేరాలకు సంబంధించిన డిజిటల్ పరికరాలతోపాటు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

ఇప్పటికే అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్ వలసదారులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. కాగా వేల మంది సిరియన్ పౌరులు తాత్కాలిక రక్షణ హోదా కింద అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ వ్యాఖ్యానించారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం

-మొదటిపేజీ తరువాయి

ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆరోగ్యశ్రీ సేవలపై ప్రభుత్వం స్పందిస్తూ కేవలం 13శాతం ఆసుపత్రులలో మాత్రమే ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని, మిగతా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం అందుతోందని అంటోంది. ఇలా విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం నెలకొంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2008లో ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చింది. పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిచాలనే లక్ష్యంతో మొదలైన ఈ పథకం తరువాతి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, నేటికీ ఎదుర్కొంటూనే ఉంది. వైఎస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ పథకం ఆయన మరణం తరువాత రోశయ్య హాయంలో కొంతకాలం ఆటంకాలు లేకుండా కొనసాగింది. ప్రవేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించడం కోసం అప్పట్లో ఈ పథకం కొ?సం ప్రత్యేకంగా గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి మరీ 45 రోజుల్లోపే ప్రవేటు ఆసుపత్రులకు బకాయిలు విడుదల చేసేవారు. అప్పట్లో ఐఏఎస్ అధికారి బాబు ప్రత్యేక చొరవతో ఆసుపత్రులకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు.2014 తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పెరుగుతున్న వేతనాలు, ఆసుపత్రి నిర్వహణ వ్యయం దృష్టిలో పెట్టుకుని ప్రతీ రెండేళ్లకోసారి రివ్యూచేసి , 20శాతం వైద్య సేవల ఖర్చు పెంచాలని ప్రవేటు ఆసుపత్రులు చేసిన వినతిని పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రభుత్వం , ఖచ్చితంగా పెంచుతామని హామీ ఇచ్చింది. అది మొదలు నేటి వరకూ ఒక్కసారి కూడా వైద్యసేవల ఖర్చు పెంపుపై కనీసం రివ్వూ చేసిన దాఖలాలు లేవు. 20శాతం కాదుకదా, పైసా కూడా పెంచిన పరిస్ధితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఆరోగ్యశ్రీపై కనీసం ఒక్కటంటే ఒక్క సమీక్ష నిర్వహించలేదని నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోపిస్తున్నాయి. ఏళ్లతరబడి పేరుకుపోయిన నెట్ వర్క్ ఆసుపత్రుల సమస్యలు కనీసం పరిష్కారం దిశగా ఒక్క అడుగు పడలేదంటున్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కొంత వరకూ నిధులు విడుదల చేశారు. గత రెండేళ్లుగా పాత బకాయిలు పూర్తిగా చెల్లించడం మానేశారు. ఇలా కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లుగా వైఎస్ హాయం తరువాత నెమ్మదిగా ఆరోగ్యశ్రీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైయ్యిందనేది వాస్తవం.ఒకప్పుడు 20శాతం ఉచితంతో మొదలైన ఆరోగ్యశ్రీ తరువాత కాలంలో బిపిఎల్ లబ్దిదారులకు 80శాతం ఉచితం వైద్యం అందిస్తున్నాం. ఇలా దాదాపు పూర్తి స్ధాయిలో క్రెడిట్ పై వైద్యసేవలు అందించడం, 1400 కో?ట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు పేరుకుపోవడంతో దిక్కుతోచని స్దితిలో ఆరోగ్యశ్రీ సేవలు నిలివేస్తున్నామని చెబుతున్నాయి నెట్ వర్క్ ఆసుపత్రులు. రెండు రోజులుగా తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతపై నెట్ వర్క్ ఆసుపత్రులకు తెలంగాణ ప్రభుత్వం స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ, గత ప్రభుత్వం నెలకు 50 కోట్ల రూపాయాలు మాత్రమే నిధులు విడుదల చేసింది, మేము 100 కోట్లు ఇస్తున్నాం. దయచేసి అర్ధం చేసుకోండి. మీకు ఇచ్చిన అవకాశం మిస్ యూజ్ చేసుకోవద్దంటూ చెప్పారు.

# ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో నుంచి ఎందుకు వెళ్లిపోతోంది?

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలంగా మెట్రో రైల్ ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది.. సేవల విషయం లోనూ సమర్ధవంతంగా వ్యవహరిస్తోంది. అయితే అటువంటి సంస్థ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తప్పుకుంటామని వ్యాఖ్యానించడం సంచలనం కలిగిస్తోంది. దీనికి తోడు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కేటీఆర్ ముడుపుల వల్లే ఎల్ అండ్ టీ మెట్రో నుంచి వెళ్ళిపోతోందని ఆరోపించారు. దీంతో ఎల్ అండ్ టీ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది..మెట్రో ప్రాజెక్ట్ నుంచి పదేపదే వెళ్ళిపోతామని ఎల్ అండ్ టీ చెబుతుండడం పట్ల రేవంత్ ప్రభుత్వం కూడా సీరియస్ గానే దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. పదేపదే వెళ్ళిపోతామని చెబితే.. దానికి తాము సరే అంటామని ప్రభుత్వం చెప్పినట్టు తెలుస్తోంది. మెట్రో రెండో దశ ప్రాజెక్టు ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి.. నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి దశ కూడా తామే నిర్వహిస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది.. అప్పులు, వడ్డీలు అధికంగా ఉన్నాయని ఎల్ అండ్ టీ చెబుతుండగా.. ఇచ్చిన ఆస్తులు నిర్వహణ సరిగా లేదని ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. అంతర్గతంగాను మెట్రో రైలు నిర్వహణ తనకు ఏమాత్రం ఉపయుక్తంగా లేదని ఎల్ అండ్ టీ అంతర్గతంగా వ్యాఖ్యానించింది. లేఖలు కూడా రాసింది.. మరోవైపు రెండోదశ నిర్మాణానికి సంబంధించి మొదటి విడతలో 24,259 కోట్లు, రెండవ విడుదల 19,450 కోట్లతో ప్రభుత్వమే విస్తరణ చేపడుతుందని ఇటీవల ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.హైదరాబాదులో మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను మెట్రో రైలు తో అనుసంధానించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇంతటి భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టిన ప్రభుత్వం.. మొదటి విడత నిర్వహణను చేతుల్లోకి తీసుకోవడానికి ఇబ్బంది ఉండదని భావిస్తోంది. అయితే ప్రభుత్వం తానంతట తానుగా ఆ ప్రతిపాదన పెట్టదని.. ఒకవేళ ఎల్ అండ్ టీ ఓకే అంటే మాత్రం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. మనదేశంలో చాలా రాష్ట్రాలలో ప్రభుత్వాలే మెట్రో రైలు వ్యవస్థను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో కూడా అదే విధంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే దీనికోసం ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వ మదిలో ఉంది. నిధుల సమీకరణ కూడా దీనికోసం పనికి వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎల్ అండ్ టీ కి కేటాయించిన ఆస్తుల విషయంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. ఆస్తుల నిర్వహణ కూడా ప్రభుత్వం చేతికి వస్తే ఆర్థికంగా భారం కూడా ఉండదని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో మెట్రో నిర్వహణ ఆర్థిక భారం అవుతుందని. ప్రాజెక్టు కోసం భారీగా పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆర్థిక లాభాలు అనుకున్న స్థాయిలో లభించడం లేదని కంపెనీ



ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే నిర్వహణ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించాలనీ, ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ను ఏర్పాటు చేయాలని కోరింది. ఎందుకు భారం అవుతోంది? హైదరాబాద్ మెట్రోను నిర్మించడానికి ఒడు సుమారు 20,000 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టింది. ప్రాజెక్టు ప్రారంభ దశలో మంచి ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది. కానీ వాస్తవంలో కొన్ని ప్రధాన సమస్యలు తలెత్తాయి. కోవిడ్ ప్రభావం ? మహమ్మారి సమయంలో ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పడిపోయింది. ఇంకా పూర్తిగా రికవరీ కాలేదు. ఆపరేషనల్ ఖర్చులు ఎక్కువ ? మెట్రో నడపడం, సిబ్బందికి వేతనాలు, విద్యుత్ ఖర్చులు, నిర్వహణా వ్యయాలు అన్నీ భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గ ప్రయాణికులు ? రోజుకు 10?12 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా. కానీ ఇప్పటికీ 5?6 లక్షల మందికి మించి ప్రయాణికులు లేరు. రుణ భారం ? ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులు, వాటిపై వడ్డీలు కంపెనీకి భారమవుతున్నాయి. ఈ కారణాల వల్లకి నిర్వహణలో ఆర్థిక ఒత్తిడి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టు పూర్తిగా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ మోడల్‌లో నడుస్తోంది. ఇందులో ప్రభుత్వాలు భూసేకరణ, అనుమతులు, పాలసీ మద్దతు వంటి సహకారం అందించాయి. కానీ ఆర్థికపరంగా మొత్తం బాధ్యతదే. ఇప్పుడు పరిస్థితులు మారడంతో, కోరుతుంది. నిర్వహణను ప్రభుత్వాలు స్వీకరించాలి. ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే భాగస్వాములుగా ఉండాలి. దీని ద్వారా ప్రాజెక్టు కొనసాగింపు, అభివృద్ధి సజావుగా సాగుతుంది. ఒక ప్రత్యేక వాహకం ఏర్పాటు చేస్తే అనేక లాభాలు ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం ? ప్రభుత్వాల మద్దతుతో నిధులు సమకూరుతాయి. పబ్లిక్ ఇంటరెస్ట్ ప్రాధాన్యం ? లాభాల కంటే ప్రజా సేవలకు ప్రాముఖ్యత ఉంటుంది. విస్తరణ సులభతరం ? భవిష్యత్‌లో కొత్త కారిడార్లు, లింకులు సులభంగా నిర్మించవచ్చు. ప్రజల నమ్మకం పెరుగుతుంది ? ప్రభుత్వ భాగస్వామ్యం ఉండటం వల్ల మెట్రో సేవలపై విశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో పరిష్కార మార్గాలు. హైదరాబాద్ మెట్రో దీర్ఘకాలంలో.. విజయవంతం కావాలంటే కొన్ని చర్యలు అవసరం. ప్రయాణికుల సంఖ్య పెంచడం ? బస్సులు, మెట్రో, ఓటూ మధ్య ఇంటిగ్రేషన్ బలోపేతం చేయాలి. రాజకీయ మద్దతు ? కేంద్రం, రాష్ట్రం కలిసి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి. ఆదాయ వనరుల విస్తరణ ? టికెట్ ధరల కంటే, ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కమర్షియల్ స్పేస్‌ల ద్వారా ఆదాయం పెంచాలి. సాంకేతికత వినియోగం ? స్మార్ట్ కార్డ్, మొబైల్ యాప్‌లు, డిజిటల్ టికెట్టింగ్ ద్వారా సౌకర్యాన్ని పెంచాలి. హైదరాబాద్ మెట్రో నగరానికి ప్రాణాధారం వంటిది. కానీ దాని నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్‌లో ఇది పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది. ఒడు లేఖ ద్వారా వచ్చిన సంకేతం స్పష్టమే ? ఒక ప్రైవేట్ కంపెనీకి మాత్రమే ఇది భారం అవుతోంది. కాబట్టి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని ఏర్పాటు చేస్తే, మెట్రో ప్రాజెక్టు మరింత స్థిరత్వం పొందుతుంది.

## రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో...

నల్గొండ : కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు. మీ నియోజకవర్గాలకు పైసలు



పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోసం తనకు అన్యాయమైనా పర్వాలేదన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోండి... నాతోపాటు ఉంటే నేను పోరాడుతాను.. మళ్లీ ఎక్కడికైనా పోతే రమ్మంటే మళ్ళీ డబ్బులు అడిగే వారిని ఎన్నుకోకుండా మంచివారిని ఎన్నుకోండి అని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు..వర్షాలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. శాసనసభలో తాను ఉండలేనని వ్యాఖ్యానించారు రాజగోపాల్ రెడ్డి.. ఇక గ్రూప్ 1 వ్యవహారంలోనూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేపాల్ తరహాలోనే యువత తిరగబడి ప్రభుత్వాన్ని కూల్చివేయడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. నిరుద్యోగులను గాలికి వదిలేయవద్దని.. వారికి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం వారు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంలోకి రావాలని.. ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని.. ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం.. హంగు ఆర్భాటాలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయమంటూ సంచలన వ్యాఖ్యలు.నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదు.

## ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామని, దేశంలోనే తొలి సారిగా అత్యాధునిక టెక్నాలజీ తో ఫ్యాక్టరీ నిర్మాణం చేసినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు తో దీర్ఘకాలిక లాభాలు ఉంటాయని,అంతర పంటల సాగుతో అదనపు లాభాలు రైతులకు లభిస్తాయని తెలిపారు.దేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుందనీ మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రం ఆర్థిక భారం పడిన సరే రైతులకు లాభం జరగాలని ముఖ్యమంత్రి గారి ఆకాంక్ష కి అనుగుణంగా నిర్మాణం పూరయ్యిందన్నారు.ఇక్కడ కాయ నుంచే కాకుండా, విత్తనాల నుంచి కూడా ఆయిల్ తీసే విధానం కూడా ఉందన్నారు.ఫ్యాక్టరీ కి కావలసిన విద్యుత్తుని, ఆయిల్ ఉత్పత్తిలో వెలువడే వ్యర్థాలతో ఇక్కడే తయారు చేయడం జరుగుతుందనీ తెలిపారు.స్థానిక రైతులతో మాట్లాడిన మంత్రి వారి సమస్యలు, సాగు చేసే విధానం అడిగి తెలుసుకున్నారు.రైతులకు ట్రాన్స్ పోర్టు చార్జీలు చెల్లింపు లో జాప్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన మంత్రి గారు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ పంట సాగు ఇంకా ఎక్కువ పెరిగేలా శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.రైతులు సరైన సమయంలో సరైన ఎరువులు వాడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.పంట దిగుబడికి వచ్చేలోపు అంతర పంటగా కోకో,జాజి,మెకడామియం, మునగ లాంటి పంటలు వేసుకోవడం వల్ల రైతులకు అదనంగా లాభం చేకూరుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. పాత రకం పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి , మిరప లాంటి పంటలకి ప్రకృతి విపత్తులు వల్ల పంట నష్టం,మరియు పంటని అమ్ముకోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఆయిల్ ఫామ్ పంట రైతు ఇంటి వద్ద నుంచే నిర్ణిత ధరతో నేరుగా అమ్ముకోవచ్చుని, దానికి సంబంధించిన డబ్బులు కూడా 3 రోజుల్లోనే రైతు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు.ప్రస్తుతం 19107 రూపాయలు ఉన్న ఉన్న ధర, త్వరలో 20000 గా అవ్వాలని, రైతులు అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారుగెల సైజు పెద్దగా, ఆకు సైజు చిన్నగా ఉండేలా మేలురకం మొక్కలని ఎంత ఖర్చు అయిన రైతులకి అందించి పంట సాగు,మరియు దిగుబడి పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఫ్యాక్టరీలో మిగిలి ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

## మహిళలకు వడ్డీ లేని రుణాలు

**హైదరాబాద్** హైదరాబాద్ లో గత పదేళ్లనుంచి వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక తిరిగి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రణాళిక తో ముందుకెళ్తున్నాం. సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటే అందరూ నవ్వారు. మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. హైదరాబాద్ లో 50,764 గ్రూపులున్నాయి, ఐదు లక్షలకు పైగా సభ్యులున్నారు. త్వరలో మరిన్ని మహిళా గ్రూపులు పెంచి, వారందరికీ రుణాలు అందిస్తాం. ఈరోజు 41 కోట్ల 51 లక్షల వడ్డీ లేని రుణాలు మహిళలకు అందిస్తున్నాం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 8 వేల మంది మహిళలు లబ్ది పొందబోతున్నారు. భర్తతో పాటు భార్య కూడా కుటుంబ పోషణ చూసుకుంటుంది. చిరు వ్యాపారాలు చేసుకునే వారి నుంచి బస్సులు ఇప్పించే వరకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తున్నాం. భవిష్యత్ లో మహిళలు బయట ఎక్కడికి వెళ్లి రుణాలు తీసుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఇచ్చే వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు వ్యాపారస్తులుగా మారి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. శిల్పారామం లాంటి ప్రాంతాల్లో మహిళా గ్రూప్ సభ్యులు షాప్స్ నిర్వహిస్తున్నారు. 150 బస్సులు ఆర్టీసీ లో మహిళలు పెట్టారని అన్నారు. త్వరలో వడ్డీ లేని రుణాలు ఇచ్చి మరో 450 బస్సులు ఆర్టీసీ లో పెట్టేలా ప్లాన్ చేస్తుంది ప్రభుత్వం. పేదలందరికీ పది లక్షల వరకు ఏ కార్పొరేట్ హాస్పిటల్ కి అయినా వెళ్ళి వైద్యం పొందేలా ఆరోగ్యశ్రీ ను తీసుకొచ్చాం. రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం ఇస్తున్నాం. పది సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు రాలేదు. మహిళలు ఆర్థికంగా బలంగా నిలబడితే కుటుంబం బాగుంటుంది. అర్హులైన ప్రతీ ఒక్కరికీ వడ్డీలేని రుణాలు అందిస్తామని అన్నారు.

## రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిసారి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నిందించడం మానుకోవాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి భాజపా ఫోబియాతో పాటు కిషన్‌రెడ్డి ఫోబియా కూడా అంటుకుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఉద్యోగులకు జీతాల డబ్బులు ఇవ్వలేని రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి వెయ్యి కోట్లు ఎలా ఇస్తారని నిలదీశారు. “విద్యా వ్యవస్థ పూర్తిగా దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లింది. రేవంత్ రెడ్డికి దిల్లీకి వెళ్లడమే సరిపోతోంది. శ్యామ్ పిట్రోడా ట్రైనింగ్ ఇవ్వడం వల్లే రాహుల్ గాంధీ అలా తయారయ్యారు. ఓట్ల చోరీ అనే కొత్త నాటకాన్ని తెరమీదకు తెచ్చి దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బోగస్ ఓట్లు వేరు.. ఓట్ల చోరీ వేరు. ఈ చిన్న విషయం కూడా తెలియని రాహుల్ గాంధీ ఓట్ల చోరీ అంటారు.. హైడ్రోజన్ బాంబ్ అంటారు.. ఇంకేదో అంటున్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారమే కాళేశ్వరంపై పీసీ ఘోష్ విచారణ చేపట్టింది. కమిషన్ విచారణలో నిందితులు ఎవరన్నది తేల్చిందా? రాజకీయ నేతలను ఎవరినైనా అరెస్ట్ చేశారా?” అని రామచందర్‌రావు ప్రశ్నించారు

## పూల పండుగ వచ్చింది తెలంగాణ మురిసింది

-మొదటిపేజీ తరువాయి

చేస్తుంది. కుటుంబ అనుబంధాలు, స్నేహం అంటే ఏమిటి, ప్రేమా ఆప్యాయతలను ఎలా పెంచాలి అంటే బతుకమ్మ వేడుకలను చూసి నేర్చుకోవచ్చు. వందలు, వేలాది మంది ఒక్క చోట చేరి ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించుకునే ఈ పండుగ సామరస్యానికి, ప్రజల మధ్య కలివిడితనానికి ఐక్యతకు పండగ అద్దం పడుతుంది.

బంధువులు, చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడమే కాక కష్టసుఖాలూ పంచుకునే వేదిక బతుకమ్మ. ఎక్కడెక్కడో ఉన్న ఆడపడుచులు బతుకమ్మ సందర్భంగా పుట్టింటికి చేరుకుంటారు. అందుకే ఈ రోజుల్లో ఎక్కడ చూసినా తెలంగాణ ఆడబిడ్డలందరి ముఖాల్లో కొత్తకళ కనిపిస్తుంది. కొత్త అల్లుళ్లను ఆటపట్టించే మరదళ్లతో సందడి నెలకొంటుంది. చిన్నా పెద్ద మహిళలంతా కనువిందు చేసే పట్టుచీరలు, పరికిణీలు, లంగా ఓణీలు ధరించి, తలనిండా అందమైన రంగురంగుల పూలతో చేసుకునే అలంకరణ తెలుగు వారికే సొంతమైన అందాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ అలంకరణలో ఆడపడుచులంతా బతుకమ్మ ఎత్తుకుని వీధుల గుండా సామూహికంగా నడిచే అద్భుత దృశ్యం తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సామరస్యానికి, సమైక్యతకు అద్దం పడుతుంది. మట్టిని గౌరవించడం, పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వయసుల మహిళలు కలిసి ఆడడం ఒక్క బతుకమ్మలోనే కనిపిస్తుంది. అందుకే దీన్ని మట్టి పండుగ అని, మహిళల పండుగ అని పిలుస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే బతుకమ్మ నీరునిండుగా ఉండి ఎటు చూసినా పచ్చగా ఉండే ఈ రోజుల్లోనే ఎందుకు వస్తుందో ఇలాంటి దృశ్యాలు చూసినప్పుడే అర్థం అవుతుంది.

పాట, బతుకమ్మది పేగు బంధం : ఇద్దరక్క చెల్లెళ్లు ఉయ్యాలో ఒక్కూరికిచ్చి ఉయ్యాలో ఒక్కడే మాయన్న ఉయ్యాలో, వచ్చన్న పోడే ఉయ్యాలో అంతేనా చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ, బంగారు బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన బతుకమ్మ వస్తే తప్పక వినిపించే పాటలివి. ఇవేకాదు తెలంగాణ పల్లె పదాలను, సాహిత్యాన్ని, జానపదాలను తనలో ఇముడ్చుకున్న పాటలెన్నో బతుకమ్మ సందర్భంగా మారుమోగుతాయి. నాటి మహిళల జీవన చిత్రాన్ని కళ్లకు కడతాయి. పాట, బతుకమ్మది పేగు బంధం అనే చెప్పాలి. పాట లేకుంటే బతుకమ్మ పండుగే లేదు.

సామాన్యుడి అస్త్రం



## బిగ్‌బాస్ హౌస్‌లో ఆడపులి.. యూత్‌కు తెగ నచ్చేస్తోన్న కంటెస్టెంట్..

బిగ్‌బాస్ సీజన్ 9 రెండో వారం నడుస్తోంది. ఓవైపు కామనర్స్.. మరోవైపు సెలబ్రెటీస్ తమ బిహేవియర్, ఆట తీరుతో జనాలకు విసుగు తెప్పిస్తున్నారు. మాట్లాడితే అరుచుకోవడం.. పిచ్చి పిచ్చిగా బిహేవ్ చేస్తున్నారు. మరోవైపు ఇద్దరు పవన్లతో రీతూ చౌదరి ట్రయాంగిల్ స్టోరీ స్టార్ట్ చేసింది. అయితే ఇప్పుడు బిగ్?బాస్ హౌస్ లో అత్యధిక పాజిటివిటీ అందుకుంటున్న అమ్మాయి ఎవరో తెలుసా.. ?

యోగా, వర్కవుట్లతో హీరోయిన్ రేంజ్ ఫిట్నెస్ తో కట్టిపడేస్తుంది. ఆమెకు ఇప్పుడు ఫాలోయింగ్ మరింత పెరిగింది. బుల్లితెరపై, సోషల్ మీడియాలో ఆమె పేరు మారుమోగుతుంది. ఇన్నాళ్లు అందం, నటనతో కట్టిపడేసిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు తన బిహేవియర్, ఆట తీరుతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం తెలుగులో ప్రసారమవుతున్న బిగ్ బాస్ సీజన్ 9లో టాస్కులలో ఆడపులిలా దూసుకుపోతుంది. అలాగే స్నేహానికి అండగా ఉంటూ.. ఆట తీరుతో ప్రేక్షకుల హృదయాల్లో చోటు సంపాదించుకుంటుంది. ఇప్పుడు ఆమెకు నెట్టింట విపరీతమైన క్రేజ్ ఉంది. ఇంతకీ బిగ్ బాస్ హౌస్ లో శివంగి ఎవరో గుర్తుపట్టారా.. ? ఈ అమ్మడు మరెవరో కాదు.. ముద్ద మందారం ఫేమ్ తనూజ పుట్టస్వామి. కన్నడ, తెలుగులో పలు సీరియల్స్ ద్వారా జనాలకు దగ్గరయ్యింది. ఇప్పుడు బిగ్ బాస్ హౌస్ లో కంటెస్టెంట్ ఆమె. బెంగళూరులో పుట్టి పెరిగిన తనూజ.. కాలేజీ రోజుల్లోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. కన్నడలో పలు సీరియల్స్ చేసింది. ఆ తర్వాత కన్నడలో హారర్ సినిమా 6-5=2 తో సినీ రంగ ప్రవేశం చేసింది, ఆ తర్వాత దండే బాయ్స్ చిత్రంలో కనిపించింది. ముద్ద మందారం సీరియల్ తో తెలుగులోకి అరంగేట్రం చేసిన ఆమె.. ఫస్ట్ సీరియల్ తోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇందులో పార్వతి పాత్రలో కట్టిపడేసింది. ముద్ద మందారం తర్వాత చాలా కాలం పాటు మీడియాకు దూరంగా ఉన్న తనూజ.. ఇటీవలే కుక్ విత్ జాతిరత్నాలు షోలో పాల్గొంది. ఇప్పుడు బిగ్ బాస్ సీజన్ 9లోకి అడుగుపెట్టింది. తన ఆట తీరు, ప్రవర్తనతో జనాలకు దగ్గరవుతుంది. తనూజకు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉంది. అటు ట్రెడిషనల్, ఇటు గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంది.



## ‘ఓజీ’ హంగామా షురూ.. హైదరాబాద్‌లో గ్రాండ్ కాన్సర్ట్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానుల ఎదురుచూపులకు తెరదించుతూ ‘ఓజీ’ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. హరిహర వీరమల్లు ఇచ్చిన దెబ్బతో తీవ్ర నిరాశలో ఉన్న ఫ్యాన్స్ ఓజీపైనే ఆశలు పెట్టుకున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్‌కు ఇంకా ఐదు రోజులు మాత్రమే ఉండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే సెప్టెంబర్ 21న సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ‘ఓజీ’ కాన్సర్ట్‌ను నిర్వహించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ కార్యక్రమం ప్రధానంగా పాటల విడుదల వేడుకగా భావిస్తున్నారు. ఈవెంట్‌కు పవన్ కల్యాణ్ హాజరవుతారా లేదా అనే దానిపై మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చిత్ర యూనిట్‌లోని మిగతా సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. పవన్ రాకపై క్లారిటీ వస్తే ఈ కాన్సర్ట్ మరింత గ్రాండ్‌గా మారే అవకాశం ఉంది. ఇప్పటికే సినిమా నుంచి వరుసగా అప్‌డేట్‌లు వస్తున్నాయి. ముఖ్యంగా, పవన్ కల్యాణ్ స్వయంగా ఆలపించిన వాషీ పాట నిన్న విడుదలై అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పాట సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ పాటతో పాటు, మరిన్ని అప్‌డేట్‌లు త్వరలోనే వస్తాయని చిత్ర యూనిట్ తెలిపింది.

## టీమిండియా అంటే భయం.. మోటివేషనల్ స్పీకర్ సాయం కోరిన పాక్..!

ఆసియా కప్ లీగ్ దశలో ఎదరుపడిన భారత్ పాకిస్థాన్ సూపర్ 4లోనూ తలపడనున్నాయి. ఆదివారం దుబాయ్ వేదికగా దాయాదుల మధ్య మరోసారి బిగ్ ఫైట్ జరుగనుంది. అయితే.. పాక్ జట్టుకు టీమిండియా ఫోబియా పట్టుకుంది. ఇదివరకే భారీ తేడాతో సూర్యకుమార్ యాదవ్ సేన చేతిలో ఓడడంతో మళ్లీ సల్మాన్ అఘా బృందాన్ని ఓటమి భయం వెంటాడుతోంది. దాంతో.. ఆనవాయితీ ప్రకారం మ్యాచ్‌కు ముందు రోజు జరిగే మీడియా సమావేశాన్ని పాక్ బాయ్‌కాట్ చేసింది. అంతేకాదు.. టీమిండియాను ఎదుర్కొనేందుకు తగిన మానసిక సన్నద్ధత కోసం ఆ జట్టు మోటివేషనల్ స్పీకర్ సాయం కోరింది. లీగ్ దశలో భారత బౌలర్ల విజృంభణతో



పాక్ జట్టు 127 రన్స్‌కే పరిమితమైంది. స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదించిన టీమిండియా 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఇప్పుడు సూపర్ 4 మ్యాచ్‌లోనూ చిరకాల ప్రత్యర్థిని చిత్తు చేయాలని భారత జట్టు పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో కనీస పోరాటం చేయడానికి పాక్ సన్నద్ధమవుతోంది. అందుకే.. మానసికంగా ధైర్యం, స్ఫూర్తినింపే మాటలు చెప్పే మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ రహీమ్‌ను నియమించుకుంది. పాక్ క్రికెటర్లలో రహీం ఆత్మవిశ్వాసాన్ని నూరిపోయనున్నాడు. అయినా సరే అనిశ్చితికి మారుపేరైన దాయది జట్టు ఎప్పుడు ఎలా ఆడుతుందో చెప్పలేం. ముఖ్యంగా ఒత్తిడిని ఏమాత్రం తట్టుకోలేని పాక్ సూపర్ 4లోనూ చేతులెత్తేస్తుందా? చివరి వరకూ పోరాడుతుందా? అనేది అందరిలో ఆసక్తి రేపుతోంది.

## చరిత్ర సృష్టించిన టీమిండియా.. పాకిస్తాన్‌ను దాటేసి సింగిల్‌గా ప్రపంచ రికార్డు

ఆసియా కప్ 2025లో భాగంగా నిన్న (సెప్టెంబర్ 19) జరిగిన మ్యాచ్‌లో భారత్ పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో టీమిండియా ఓ చారిత్రక రికార్డును సొంతం చేసుకుంది. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యధిక దేశాలపై (19) విజయాలు సాధించిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డు భారత్, పాకిస్తాన్ (18) పేరిట సంయుక్తంగా ఉండేది.

అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక దేశాలపై విజయాలు సాధించిన జట్లు

భారత్- 19 దేశాలు (166 విజయాలు)
పాకిస్తాన్- 18 దేశాలు (156 విజయాలు)
న్యూజిలాండ్- 17 దేశాలు (123 విజయాలు)
ఆస్ట్రేలియా- 16 దేశాలు (119 విజయాలు)
సౌతాఫ్రికా- 15 దేశాలు (112 విజయాలు)
ఇంగ్లండ్- 15 దేశాలు (110 విజయాలు)

అంతర్జాతీయ టీ20ల్లో భారత్ టెస్ట్ హోదా కలిగిన దేశాలతో పాటు చాలా అసోసియేట్ సభ్య దేశాలను మట్టికరిపించింది.

టీ20ల్లో టీమిండియా విజయాలు నమోదు చేసిన దేశాలు

ఆస్ట్రేలియా- 32 మ్యాచ్‌ల్లో 20 విజయాలు
శ్రీలంక- 32 మ్యాచ్‌ల్లో 21 విజయాలు
సౌతాఫ్రికా- 31 మ్యాచ్‌ల్లో 18 విజయాలు
వెస్టిండీస్- 30 మ్యాచ్‌ల్లో 19 విజయాలు
ఇంగ్లండ్- 29 మ్యాచ్‌ల్లో 17 విజయాలు
న్యూజిలాండ్- 25 మ్యాచ్‌ల్లో 12 విజయాలు
పాకిస్తాన్- 14 మ్యాచ్‌ల్లో 10 విజయాలు
జింబాబ్వే- 13 మ్యాచ్‌ల్లో 10 విజయాలు
బంగ్లాదేశ్- 17 మ్యాచ్‌ల్లో 16 విజయాలు
ఆఫ్ఘనిస్తాన్- 9 మ్యాచ్‌ల్లో 7 విజయాలు
ఐర్లాండ్- 8 మ్యాచ్‌ల్లో 8 విజయాలు
హాంగ్‌కాంగ్- 1 మ్యాచ్‌లో 1 విజయం
నమీబియా- 2 మ్యాచ్‌ల్లో 2 విజయాలు
యూఏఈ- 2 మ్యాచ్‌ల్లో 2 విజయాలు
స్కాట్లాండ్- 1 మ్యాచ్‌లో 1 విజయం
నెదర్లాండ్స్- 2 మ్యాచ్‌ల్లో 2 విజయాలు
ఒమన్- 1 మ్యాచ్‌లో 1 విజయం
నేపాల్- 1 మ్యాచ్‌లో 1 విజయం



కెన్యా- 1 మ్యాచ్‌లో 1 విజయం

మొత్తంగా 19 దేశాలపై 250 మ్యాచ్‌లు ఆడి 166 విజయాలు సాధించిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా, అత్యధిక విజయాల శాతం (66) కలిగిన జట్టుగా చలామణి అవుతుంది.

పొట్టి ఫార్మాట్‌లో రెండు ప్రపంచకప్‌లు (2007, 2024) గెలిచిన భారత్ ప్రస్తుతం ఈ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా (ర్యాంకింగ్స్‌లో) కొనసాగుతుంది. అలాగే ఈ ఫార్మాట్‌లో అన్ని విభాగాల్లో భారత ఆటగాళ్లే టాప్ ర్యాంక్‌ల్లో ఉన్నారు. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తి, ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా నంబర్ వన్‌గా ఉన్నారు.

## స్పోర్ట్స్

### రాణించిన పూరన్, హేల్స్.. చెలరేగిన రసెల్, పోలార్డ్.. ఫైనల్లో నైట్‌రైడర్స్



కరీబియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఎడిషన్‌లో ట్రిన్‌బాగో నైట్‌రైడర్స్ ఫైనల్స్‌కు చేరుకుంది. భారతకాలమానం ప్రకారం? ఇవాళ (సెప్టెంబర్ 20) ఉదయం జరిగిన రెండో క్వాలిఫయర్‌లో సెయింట్ లూసియా కింగ్స్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. అలెక్స్ హేల్స్ (44 బంతుల్లో 58 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ పూరన్ (32 బంతుల్లో 50బీ 5 ఫోర్లు, 4 సిక్సర్లు) బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీలతో రాణించగా.. ఆఖర్లో పోలార్డ్ (26 బంతుల్లో 35బీ 4 సిక్సర్లు), రసెల్ (12 బంతుల్లో 28బీ ఫోర్, 3 సిక్సర్లు) విరుచుకుపడ్డారు. లూసియా కింగ్స్ బౌలర్లలో అల్జరీ జోసఫ్, ఖారీ పియెర్, రోస్టన్ ఛేజ్ తలో వికెట్ తీశారు. అనంతరం 195 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో లూసియా కింగ్స్ చేతులెత్తేసింది. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి ఏ దశలోనూ గెలుపు దిశగా సాగలేదు. నిదానంగా ఆడుతూ, బంతులు వృధా చేసుకుని ఆఖరికి మూల్యం చెల్లించుకుంది. ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (40 బంతుల్లో 57బీ 8 ఫోర్లు, సిక్స్) ఒక్కడే తూతూమంత్రంగా గెలుపు కోసం ప్రయత్నించాడు. మిగతా ఆటగాళ్లంతా నిరాశపరిచారు. జాన్సన్ ఛార్లెస్ 17, టిమ్ డేవిడ్ 28, రోస్టన్ ఛేజ్ 16, ఆరోన్ జోన్స్ 12, టైమాల? మిల్స్ 6 పరుగులు చేయగా.. అకీమ్ అగస్టీ, కెప్టెన్ డేవిడ్ వీస్ డకౌట్లయ్యారు. నైట్‌రైడర్స్ స్పిన్నర్లు సునీల్ నరైన్ (4-1-18-3), ఉస్మాన్ తారిక్ (4-0-35-4) లూసియా కింగ్స్ బ్యాటర్ల నడ్డి విరిచారు. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 138 పరగులు మాత్రమే చేసిన కింగ్స్ 56 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. సెప్టెంబర్ 22న జరిగే ఫైనల్లో నైట్‌రైడర్స్ గయానా అమెజాన్ వారియర్స్‌తో టైటిల్ కోసం పోటీపడుతుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.